# ప్రజాసేవే నా లక్ష్యం

## 48వ డివిజన్ కాంగ్రెస్ నేత అల్లై సాయికిరణ్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సేవే మార్గం – ప్రజాక్షేమమే లక్ష్యం! ఖమ్మం 48వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్, పద్మావతి నగర్ మరియు సారధి నగర్ ప్రాంతాల్లో ఖాళీ ప్లాట్లు పిచ్చి మొక్కలతో నిండి, పాములకు నిలయంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాన్ని గమనించిన ప్రజలు వెంటనే కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ దృష్టికి తీసు కెళ్లారు. ప్రజల విన్నపాన్ని మన్నించి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మరియు తుమ్మల యుగేందర్ సూచనలతో, సాయికిరణ్ వెంటనే స్పం దించారు. తన సొంత ఖర్చుతో జెసిబి లను తెప్పించి, గత రెండు రోజులుగా యుద్ధప్రాతి పదికన ప్రతి ప్లాట్‌ను, ఎక్కడ చెత్తాచెదారం ఉన్నా పూర్తిగా శుభ్రం చేయించారు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి, వెంటనే సమస్యను పరిష్కరించిన సాయి కిరణ్  చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. మంత్రి అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సాయి కిరణ్ సేవలు అభినందనీయం. ప్రజా సేవలో నిరంతరం ఉండే నాయకుడు అల్లే సాయికిరణ్ అని 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, సారధి నగర్ ప్రజలు అభినందిస్తున్నారు.







**మంత్రి తుమ్మల అభివృద్ధికి బ్రాండ్..**

**అల్లై సాయికిరణ్**

ప్రజాసేవే నాకు ముఖ్యం.. ప్రజలు కష్టాల్లో ఉంటే నాకు సంతోషంగా ఉండదు.. నిత్యం ప్రజల కోసం పరి తపించే నాయ కుడు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఆయన తనయుడు తుమ్మల యుగం ధర్ ఏవి ధంగా ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారో వారి అడుగు జాడల్లోనే వారు చూపిన సేవా బాట లోనే నేను నడుస్తాను. నాకు వారే ఆదర్శం.. వారి ఆశయం నేటి సమాజానికి ఆదర్శం. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు చేసిన అభివృద్ధి పది తరాలు గుర్తుండి పోయేలా చేస్తున్నారు. అంత గొప్ప నాయ కులను అనుసరించే వారు ఎవరైనా నీతి నిజాయి తీగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటారు. అందుకే నేను వారి అడుగు జాడల్లోనే నడుస్తూ ప్రజల కష్టాల్లో పాలు పంచుకుని వారికి అండగా ఉండేందుకు కృషి చేస్తున్నాను. అని 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అల్లె సాయికిరణ్‌మీడియాకు తెలిపారు.